

2లో


## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 01 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 176

# ఈ పని మా వాళ్లకి చేసి పెట్టండి

## అని సిఫార్సు చేయలేదు...చెయ్యను కూడా..

### ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ పదవి విరమణ కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై31):మా టిడిపి నాయకులు నన్ను తిట్టుకుంటారు... అయినా పర్వాలేదు నేను మాత్రం రెవిన్యూ వ్యవస్థలో వేలు పెట్టను.మా నాయకులు ఎవరికీ సిఫార్సు చేయను అంటూ ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరక్షన్ బాబు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పెద్దారవీడు మండల తహసీల్దార్ పులి శైలేంద్ర కుమార్ పదవీ విరమణ సన్మాన మహోత్సవం డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ అధ్యక్షతన వీఆర్వోలు, వీఆర్ఏలు , ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ సేవలను టైపిస్టు నుంచి ఉద్యోగాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచెలుగా ఎదుగుతూ తహసిల్దార్ గా పదోన్నతి పొంది జిల్లాలోని పలు మండలాల్లో సేవలందించారు. మొత్తంగా ఎవరుచెప్పినా ఆయన ఎటువంటి క్లిష్టపరిస్థితి అయినా నవ్వుతూ అధిగమిస్తారని, ఎక్కడ టెన్షన్ పడడం గానీ, పొరపాట్లు చేయడం కానీ ఆయన 2లో

### కమలా షాపింగ్ మాల్ ప్రారంభించిన

# యాంకర్ అనసూయ



### – పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే లు

అగ్ని న్యూస్, మార్కాపురం (జూలై 31): పట్టణంలోని కాలేజీ రోడ్డులో గురువారం కమల షాపింగ్ మాల్ను ప్రముఖ యాంకర్ సినీ నటి అనసూయ ప్రారంభించారు ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త పెనుగొండ కేశవరావు ఆయన తనయుడు పవన్ నేతృత్వంలో కమల ఫ్యాక్షన్ మాల్ ఏర్పాటు విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యాంకర్ అనసూయతో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కొందరు నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే అన్నారాంబాబు,మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్,టిడిపి నాయకులు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లికార్జున,మొద్దు వెంకటరెడ్డి, జవ్వాజి రామాంజుల రెడ్డి, వైకాపా నాయకులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, జనసేన నాయకులు ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నాయకులు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. యాంకర్ అనసూయ రాకతో ప్రజలు ఆమెను చూసేందుకు పోటెత్తారు. పట్టణ ఎస్ఐ సైదు బాబు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు.

# మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు దిట్ట

## వైయస్సార్సిపి విస్తృత స్థాయి సమావేశంలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

అగ్ని న్యూస్, దర్శి (జూలై 31): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా మహిళలను, ప్రజలను మోసం చేస్తున్నారని, మోసం చేయడంలో చంద్రబాబునాయుడు దిట్ట అని బాబు షూరిటీ – మోసం గ్యారంటీ అని దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే, వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రం ముండ్లమూరు లోని శివాలయం ఎదురు ఆవరణలో గురువారం వైఎస్ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం మండల పార్టీ కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్టీ జిల్లా అధ్యక్షుడు,



దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ బుక్ రాజ్యాంగంలో ఇబ్బంది పడుతున్న ప్రతి కార్యకర్త, నాయకుడికి జగన్ 2029 లో న్యాయం చేస్తారని, ప్రతి కార్యకర్తకు బూచేపల్లి కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని, మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు మన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అయితే ఈనాడు మన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాలు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చి కష్టకాలంలో కూడా ప్రజా సంక్షేమాన్ని మరువలేదని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు వారి అవసరాలను గుర్తించి అడగకుండానే అవసరాలు తీర్చిన 2లో

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల

మొదటి పేజీ తరువాయి . ...

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై31): గురువారం మార్కాపురం పట్టణంలో పలు కార్యక్రమాల్లో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బట్టగిరి వారి నిశ్చయ తాంబూలాల కార్యక్రమానికి విచ్చేసి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో కాలేజీ రోడ్డు లో నూతనంగా నెలకొల్పిన కమల షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. అనంతరం తర్లుపాడు రోడ్ లోని పూల సుబ్బయ్య కాలనీలో ఇటీవల కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందులతో పాటు టీడీపీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సర్పంచ్ జవ్వాజి రామానుజుల రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు దిట్ట

మొదటి పేజీ తరువాయి . ...

ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని, రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు, నేటికీ ఒకటి ఇవ్వలేదు. మహిళలకు రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామన్నారు. అది ఇప్పుడు జిల్లాకే పరిమితం అన్నారు. 18సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తామని మాట చెప్పి అమలు చేయలేదన్నారు. మనం అన్ని గ్రామాలు తిరిగి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలు తెలియజేయాలని అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కమీషన్లకు కక్కుర్తి పడటం బూచేపల్లి కుటుంబ చరిత్రలోనే లేదని, ఇక ముందు కూడా రాదని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయం నుంచి ఆ కుటుంబానికి బూచేపల్లి కుటుంబం తోడుగా ఉందని ఆమె గుర్తు చేశారు. దర్శి నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం, వారిని ఆదరించేందుకు తమ తలుపులు ఎప్పుడూ తీసి ఉంటాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా తాము సేవలు చేస్తున్నామని, ఇక ముందు కూడా చేస్తామని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు బూచేపల్లి కుటుంబం అండగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు మన్నం శ్రీధర్, మండల కన్వీనర్ చింతా శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి తాతపూడి మోజస్ రత్నరాజు, ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి మేడికొండ జయంతి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు బంక నాగిరెడ్డి,ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి ఎస్. అంజయ్య, రైతు భాగం కన్వీనర్ జిల్లెలమూడి శివయ్య, మండల వైఎస్ఆర్సిపి యూత్ దుగ్గినేని రామకృష్ణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈ పని మా వాళ్లకి చేసి పెట్టండి అని సిఫార్సు చేయలేదు...చెయ్యను కూడా..

మొదటి పేజీ తరువాయి . ...

35 ఏళ్ల సర్వీస్‌లో జరిగి ఉండదని కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని తహసిల్దార్ శైలేంద్ర కుమార్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో అధికారులను అడ్డం పెట్టుకొని తప్పుడు ఆన్లైన్ చేసుకొని సంపాదించుకున్నారని,మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మా అయిదు మండలాలలో ఏ రెవెన్యూ అధికారిని మా వాళ్లకు ఈ పని చేసి పెట్టదని ఎప్పుడు చెప్పిన దాఖలు లేవని, దీనివల్ల మా నాయకులు నన్ను తిట్టుకున్న పరవాలేదు భవిష్యత్తులో కూడా తప్పుడు పనులను ప్రోత్సహించలేనని తేల్చి చెప్పారు. దీనివల్ల మనం బాగుపడవచ్చు కానీ ,ఆ పని చేసిన అధికారులకు వృత్తిపరమైన ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన తెలిపారు. అలాగే ఈ సందర్భంగా ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ సేవలను కొనియాడారు. ఆయనప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాసరెడ్డి,టిడిపి మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, నెల్లూరు రూరల్ పరిశీలకులు గుమ్మ గంగరాజు, మాజీ మండల అధ్యక్షులు చంద్ర గుంట్ల నాగేశ్వరరావు, మండల సీనియర్ నాయకులు దుగ్గెంపూడి కొండారెడ్డి, కొండ గురువయ్య , ఎంపీటీసీ దండా వెంకటేశ్వర రెడ్డి, కొత్తపట్నం ఎమ్మార్వో శాంతి, దిలీప్ కుమార్ , దోర్నాల డిప్యూటీ ఎమ్మార్వో సాలమ్మ, బీజేపీ మండల అధ్యక్షులు కడియం రామయ్య, చితగుంట సుబ్బరామిరెడ్డి, లింగాల అబ్రహం, ఐటిడిపి నాయకులు నక్క శీను, తోకల ఎల్లయ్య మరియు అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు గ్లౌజులు పంపిణీ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూలై31):పరిసరాల పరిశుభ్రతలో ముందుండే పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి వారి ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా యర్రగొండపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ రామావత్ అరుణాబాయి పారిశుద్ధ్య కార్మికులకు చేతులకు వేసుకొనే గ్లౌజులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం వీధులు శుభ్రంగా ఉండేందుకు ఎంతో శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ప్రజారోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.కానీ పనిలో మునిగిపోయి తమ ఆరోగ్యం పట్ల తక్కువ శ్రద్ధ వహిస్తున్నారనీ అందుకే వారి రక్షణ కోసం ప్రాథమిక స్థాయిలో అవసరమయ్యే చేతి గ్లౌజులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ రకమైన జాగ్రత్తలు తమ పని వేళల్లో ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని, భద్రతా దృక్పథాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి జివిఎల్ శ్రీనివాసరావు, సచివాలయం-2 పంచాయితీ కార్యదర్శి సంధ్యారాణి,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీ బాలికలకు క్రీడా సామాగ్రి పంపిణీ



అగ్నిన్యూస్,రాచర్ల(జూలై31):మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం నాడు రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు తన సొంత నిధులతో అక్కడ విద్యనభ్యసిస్తున్న బాలికలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న వనరులను,పరిసరాలను సరైన రీతిలో ఉపయోగించుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని, అందరూ బాగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వారణాసి గిరిధర శర్మ, పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.మాల కొండమ్మ ,ఏఎస్ఐ వై ఆదిశేషయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ వసతి గృహంలో అడ్మిషన్లను ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై31): మండలంలోని వై డి పాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీవీబీ కేటగిరి 4 బాలికల వసతి గృహ అడ్మిషన్లను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరిఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వసతి గృహ సముదాయాలను ప్రారంభించారు. ఈ వసతి గృహం ఎంతో మంది పేద విద్యార్థినులకు ఉపయోగకరంగా ఉంటుందని,దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని కోరారు. అనంతరం పాఠశాలలోని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జి డి సి ఓ హేమలత , టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, టిడిపి మాజీ మండల అధ్యక్షులు గొట్టం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ఏరువా వెంకట నారాయణరెడ్డి, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## ప్రజల్లోకి జగన్ వెళ్తున్నాడంటే కూటమి ప్రభుత్వం భయపడిపోతోంది

- రెడ్ బుక్ కు పోటీగా జగన్ యాప్ రెఢీ
- జగన్ నెల్లూరు పర్యటనలో ప్రభుత్వ ఆంక్షలపై ఇంచార్జి దద్దాల మండిపాటు

అగ్నిన్యూస్,కనిగిరి(జులై31): వైయస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల్లోకి వెళ్తున్నాడంటే కూటమి ప్రభుత్వం భయపడి పోతోందని కనిగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని, నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం,కంచెలు వేయడం, వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటని,ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేవని అన్నారు. వైయస్సార్‌సీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటనలను అడ్డుకోవడం ఎవరి తరం కాదని,దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో వైఎస్ జగన్ ఒకరని ఆయన కొనియాడారు. జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరుచేయలేరని అరచేతిని అడ్డుపెట్టి సూర్యకిరణాలను ఎలా అయితే అడ్డగించలేరో ఇది కూడా అంతేనని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు రాబోయేరోజుల్లో తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతో నే అక్రమ అరెస్టులు చేస్తున్నారని, ఇప్పటికే ఎమ్మెల్యేలు, మంత్రులుగా పనిచేసిన వారిని అరెస్ట్ చేశారన్నారు. అక్రమ కేసులు, అరెస్టులకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నడూ భయపడరని తెలిపారు. నెల్లూరుకు వైఎస్ జగన్ వెళ్తున్న సమయంలో ప్రభుత్వం తీరును చూసి దేశమంతా విస్మయం చెందతోందని, వైఎస్ జగన్ పులివెందుల ఎమ్మెల్యే మాత్రమేనని 11 మంది ఎమ్మెల్యేలే ఉన్నారని వ్యంగ్యంగా మాట్లాడారనీ, మరి పులివెందుల ఎమ్మెల్యే బయటకు వస్తే ఎందుకంత భయపడుతున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతిలో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నామని అందరి చిట్టా అందులో పెడతామని అన్నీ కౌంట్ అవుతాయని,అధికార పార్టీ నేతలు చేస్తున్న అన్యాయాలు మర్చిపోకుండా ఎప్పటికప్పుడు యాప్‌లో భద్రపరుస్తామని తెలిపారు. అధికార మార్పిడి జరిగాక ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై31): డివిజన్ స్థాయి సైన్స్ టీచర్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఇన్స్పైర్ మనక్ 2025-26 స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల.. మార్కాపురం వేదికగా ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. విజ్ఞాన శాస్త్ర సాంకేతిక రంగాల్లో విద్యార్థులకు మక్కువ పెంచే విధంగా సృజనాత్మకమైన.. పర్యావరణ హితమైన..నిత్య నూతనత్వంతో కూడిన.. సామాజిక సమస్యలకు చక్కటి పరిష్కారం సూచించే విధంగా.. నూతన ఆవిష్కరణలను ప్రోత్సాహించి..విద్యార్థుల ప్రాజెక్టులు రూపకల్పనలో మార్గదర్శనం చేయాలి అని ఈ దిశగా ప్రోత్సహిస్తూ ఇన్స్పైర్ మనక్ నామినేషన్లు ప్రతి పాఠశాల..ప్రభుత్వ.. ప్రైవేటు యాజమాన్యాలలో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా సైన్స్ అధికారి టి.రమేష్ కోరారు. మరో ముఖ్య అతిథి జాతీయ స్థాయి సైన్స్ అవార్డు గ్రహీత.. జాతీయ ఎన్విరాన్మెంటల్ కో ఆర్డినేటర్ తంగిరాల నాగ జగన్నాథ్ మాట్లాడుతూ తనకు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చింది.. సైన్స్ పట్ల ఉన్న మక్కువ.. చిన్న చిన్న ఆలోచనలు..నూతన ఆవిష్కరణలకు తద్వారా ఆ ప్రాజెక్టులు అనేక అవార్డులు అందుకోవడానికి కారణం అని. ప్రతి సైన్స్ ఉపాధ్యాయులు ఇలాగే గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారిణి కె. శర్వాణి, రిసోర్స్ పర్సన్స్ రవికాంత్, రాము, డివిజన్ పరిధిలోని ఉన్నతపాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు...






మార్కాపురం పట్టణం లో గురువారం **కమలా షాపింగ్ మాల్** అట్టహాసంగా ప్రారంభమైంది.
ప్రముఖ యాంకర్ అనసూయ గారు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గారు షాపింగ్ మాల్ ప్రారంభించారు.





















జన హృదయ నేత... అవినీతి మరక అంటని మానవతావాది..
మా అన్నా రాంబాబు గారికి
పుట్టినరోజు శుభాకాంక్షలు.
01st Aug
Happy Birthday
ANNA
మార్కాపురం
MARKAPUR
HAPPY BIRTHDAY
అన్నా మిత్ర మండలి - మార్కాపురం నియోజకవర్గం


HAPPY BIRTHDAY
BOSS
01st Aug
ప్రియతమ మాజీ ఎమ్మెల్యే,
వైకాపా మార్కాపురం
నియోజకవర్గ సమన్వయకర్త
శ్రీ అన్నా రాంబాబు గారికి
జన్మదిన శుభాకాంక్షలు
Happy Birthday
ANNA
RAMBABU Garu
నారు బాపన రెడ్డి
జడ్పీటీసీ, మార్కాపురం


HAPPY BIRTHDAY
01st Aug
AVR
A N N A V E
R A M B A B U
జననేత, డైనమిక్ లీడర్,
మాజీ ఎమ్మెల్యే,
మార్కాపురం నియోజకవర్గ
వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి
శ్రీ అన్నా రాంబాబు గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మార్కాపురం MARKAPUR
శ్రీమతి & శ్రీ బండి లక్ష్మిదేవి కృష్ణారెడ్డి
ఎంపీపీ - మార్కాపురం




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)